చెయ్యెత్తి జైకొట్టిన వేములపల్లి శ్రీకృష్ణ

విశాలాంధ్ర-తెనాలి : "చెయ్యెత్తి జైకొట్టు తెలుగోడా గతమెంతో ఘనకీర్తి గలవోడా" గీతంతో తెలుగు జాతి చైతన్యాన్ని మేల్కొల్పిన ప్రజాకవి వేములపల్లి శ్రీకృష్ణను ఆదర్శంగా తీసుకోవాలని ఇస్కఫ్ గుంటూరు జిల్లా ఉపాధ్యక్షురాలు బెజ్జంకి నాగమణి చెప్పారు. ఇండియన్ సొసైటి ఫర్ కల్చరల్ కో-ఆపరేషన్ అండ్ ఫ్రండ్ షిప్ (ఇస్కఫ్) ఆధ్వర్యంలో శుక్రవారం గాంధీనగర్ ఇస్కఫ్ కార్యాలయంలో జరిగిన వేములపల్లి శ్రీకృష్ణ 24వ వర్ధంతి సభలో ఆమె అధ్యక్షోపన్యాసం చేశారు. శ్రీకృష్ణకు తెనాలిలో సంబంధబాంధవ్యాలు మెండుగావుండేవన్నారు. సీపీఐ కార్యాలయంలో ఒక ఆఫీసు ఏర్పాటు చేసి అలనాటి ఇస్కఫ్, శాంతి స్నేహ సంఘాల కార్యక్రమాలు ఎక్కువగా జరిగేవని రష్యా, క్యూబా, బల్గేరియా, వియత్నాం ప్రతినిధులు ప్రతి సంవత్సరం లెనిన్ జయంతికి పిలిపించేందుకు వేములపల్లి కృషి చేశారన్నారు. ఆయన మూడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైనారని అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకునిగా ప్రజా సమస్యలపై ధ్వజమెత్తి, వాటిని సాధించే వారని చెప్పారు. ఇస్కఫ్ గుంటూరు జిల్లా నాయకులు బొల్లిముంత కృష్ణ మాట్లాడుతూ వేములపల్లి శ్రీకృష్ణ నిజాయితీగా, నిరాడంబరంగా ఉత్తమ కమ్యూనిస్టుగా తన జీవితాన్ని గడిపారన్నారు. గుంటూరు జిల్లా సీపీఐ కార్యదర్శిగా ఇస్కఫ్, శాంతి సంఘాల జాతీయ నాయకునిగా సేవలందించారని చెప్పారు. రష్యన్ సినిమాలు వాడవాడలా ప్రదర్శింప జేసి ప్రజా మార్పుకోసం కృషి చేశారని చెప్పారు. ఆయన స్ఫూర్తితో నేటికీ తెనాలిలో శాంతి సంఘాలు పనిచేస్తున్నాయన్నారు. సభా ప్రారంభంలో శ్రీకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో ఇస్కఫ్ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కమ్యూనిస్టు అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ చేనేత వాడల్లో ప్రచారం

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఇండియా కూటమి గుంటూరు పార్లమెంట్ సీపీఐ అభ్యర్థి జంగాల అజయ్ కుమార్, మంగళగిరి నియోజకవర్గ అసెంబ్లీ సీపీఎం అభ్యర్థిగా జొన్న శివశంకర్ రావులను గెలిపించాలని కోరుతూ శుక్రవారం మంగళగిరి పట్టణంలోని కుప్పురా కాలనీలో ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాలకృష్ణ మాట్లాడుతూ నేతన్న నేస్తం పథకం కార్మికుల అందరికీ వర్తింప చేయకుండా ఉండడం సరికాదన్నారు. చేనేత కార్మికులందరికీ వర్తింపజేయాల న్నారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.రామారావు, జిల్లా నాయకులు ఎస్.నరసింహారావు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో నారాయణ ప్రభంజనం

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ఇంటర్ పరీక్షా ఫలితాలలో గుంటూరు జిల్లాలోని నారాయణ విద్యాసంస్థల విద్యార్థినీ, విద్యార్థులు విజయదుంధుభి మోగించారని ఎడమిక్ ఇన్చార్జ్ తార్నాక చంద్రశేఖర్, డీజియం శ్రీనివాసరెడ్డి, కోర్ డీన్ వీరగంధం శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక బృందావన్ గార్డెన్స్ లోని నారాయణ కళాశాల కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విద్యార్థుల అభినందన సభకు హాజరైన ఎకడమిక్ ఇన్చార్జ్, డీజియం, కోర్‌డీన్లు విద్యార్థులను అభినందించి పుష్పగుచ్ఛాలతో శుభాకాంక్షలు తెలిపారు. ప్రథమ సంవత్సరంలో 470 మార్కులకి గాను జి.దియారేషమ్ 466 మార్కులు, టి.జాహ్నవి త్రిష, బి.జ్ఞానవర్షిణి, ఎమ్.జానీభాష, ఎమ్.దిలీప్ వినయ్, కె.షణ్ముకవర్ధన, జి.హాసినిలు 465 మార్కులు, 16 మందికి 464 మార్కులతో పాటు 460 మార్కులు పైన 115మంది ఎంపీసీ నందు, బైపీసీ నందు జీవీఎల్ శ్రీదుర్గా, డి.కుషల్ సాయి, షేక్ సుబాసుఫియా, జి.కుసుమా, షేక్ ఆయేషాసిద్ధికా 432 మార్కులు సాధించగా, 430మార్కులు పైన 10 మంది, ద్వితీయ సంవత్సరంలో 1000 మార్కులకు గాను యు.ప్రియతమ్ సాయి 990, వి.కావ్య 987, ముగ్గురు 986 మార్కులు, ఒకరికి 985 మార్కులు, 980 మార్కులు పైన 28 మంది ఎంపీసీ నందు, బైపీసీ నందు పి.రుచితహాసిని, డి.వెన్నల 986 మార్కులతో పాటు 980 మార్కులు పైన నలుగురు అత్యుత్తమ ఫలితాలు సాధించారని తెలిపారు. డీన్లు వల్లభరావు, కోటేశ్వరరావు, ఏజీఎంలు రాజు, సుభాని, శేషు, శివరామకృష్ణ, ప్రిన్సిపాల్స్ విద్యార్థులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

సీజీజీబీ నూతన చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు ప్రధాన కేంద్రంగా గుంటూరు, ఉభయ గోదావరి జిల్లాల్లో పని చేస్తున్న చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు (సీజీజీబీ)నూతన చైర్మన్‌గా కె.ప్రమోద్ కుమార్ రెడ్డి శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఆయన యూనియన్ బ్యాంకు అఫ్ ఇండియా ముంబై ప్రధాన కార్యాలయంలో జనరల్ మేనేజర్‌గా పని చేస్తూ గ్రామీణ బ్యాంకు చైర్మన్‌గా బదిలీ అయ్యారు. ఆయన అయిదేళ్ల పాటు ఈ పదవిలో కొనసాగుతారు. 2019 ఆగస్టు నుంచి బ్యాంకు చైర్మన్‌గా పని చేసిన టీ.కామేశ్వరరావు జనరల్ మేనేజర్‌గా పదోన్నతిపై యూనియన్ బ్యాంకు అఫ్ ఇండియా ప్రధాన కార్యాలయంలో అగ్రి-బిజినెస్ డివిజన్‌కు బదిలీ అయ్యారు. ఆయన శుక్రవారం పదవీ బాధ్యతలు నూతన చైర్మన్ ప్రమోద్ కుమార్ రెడ్డికి అప్పజెప్పి వెళ్ళినట్టు బ్యాంకు ప్రధాన కార్యాలయం వెల్లడించింది.

ఇండియా కూటమి బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ గుంటూరులోని శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభ దృశ్యమాలిక

- విశాలాంధ్ర, గుంటూరు

ప్రచార కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న ఇండియా కూటమి పార్టీల నాయకులు, అభ్యర్థులు,

సభలో మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు

మాట్లాడుతున్న ఇండియా పార్లమెంట్ అభ్యర్థి జంగాల అజయ్‌కుమార్

మాట్లాడుతున్న ముప్పాళ్ల నాగేశ్వరరావు,

మాట్లాడుతున్న మస్తాన్‌వలి

మాట్లాడుతున్న లింగంశెట్టి ఈశ్వరరావు



మాట్లాడుతున్న కోట మాల్యాద్రి

గేయాలు ఆలపిస్తున్న ప్రజానాట్యమండలి కళాకారులు

ఇండియా కూటమి- కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం పార్టీలు బలపరిచిన గుంటూరు పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి జంగాల అజయ్ కుమార్, గుంటూరు తూర్పు నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ మస్తాన్ వలీలు ఈరోజు పాత గుంటూరులో ఎంపీకి కంకి కొడవలి గుర్తు, ఎమ్మెల్యేకి హస్తం గుర్తు పై ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థిస్తూ ప్రచారం - విశాలాంధ్ర, గుంటూరు

ఈవీఎంల మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహణ : కలెక్టర్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: జిల్లాలో సార్వత్రిక ఎన్నికలకు వినియోగించే ఈవీఎం యూనిట్లను నియోజకవర్గాలకు కేటాయింపుకు శుక్రవారం కలెక్టరేట్ లోని వీసీ హాలులో మొదటి ర్యాండమైజేషన్‌ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, రిటర్నింగ్ అధికారులైన సంయుక్త కలెక్టర్ జి రాజకుమారి, కమిషనర్ కీర్తి చేకూరి, తెనాలి సబ్ కలెక్టర్ ప్రఖర్ జైన్, రాజకీయపార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించారు. జిల్లాలోని ఏడు నియోజకర్గాల్లోని పోలింగ్ కేంద్రాలకు పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి రిజర్వుతో సహా అవసరమైన బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వీవీప్యాట్ల సీరియల్ నెంబర్లను ఎన్నికల కమిషన్ ఈవీఎం మేనేజ్మెంట్ సిస్టం పోర్టల్‌లో ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించటం జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ ర్యాండమైజేషన్‌లో కేటాయించిన సీరియల్ నెంబరు ప్రకారం ఈవీఎం యూనిట్లను ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం కట్టుదిట్టమైన భద్రత మధ్య సంబంధిత నియోజకవర్గ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ స్ట్రాంగ్ రూం కు తరలించి భద్రపరచాలని రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు.

ఇంటర్ ఫలితాలలో నిర్మల జూనియరల్ కాలేజీ ప్రభంజనం

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి పట్టణంలో గల నిర్మల జూనియర్ కళాశాల ఇంటర్మీడియట్ ఫలితాలలో ప్రభంజనం సాధించినట్లుగా కళాశాల డైరెక్టర్, ప్రిన్సిపాల్ వీవీ ప్రసాద్ శుక్రవారం తెలిపారు. కార్పొరేట్ కళాశాలకు దీటుగా నిర్మల జూనియర్ కళాశాలలో చదివిన విద్యార్థులు అన్ని గ్రూపుల్లో అత్యధిక మార్కుల సాధించినట్లుగా తెలిపారు. సీనియర్ ఇంటర్మీడియట్‌లో కె.సాలెం రాజు 1000 మార్కులకు గాను 968 మార్కులు సాధించినట్లు తెలిపారు. బి.యాకోబ్ 956 మార్కులు సాధించినట్లు తెలిపారు. సీనియర్ బైపీసీలో ఏ.గాయత్రీ దేవి 1000 మార్కులకు గాను 955 మార్కులు, షేక్ మక్తుంబి 952 సాధించినట్లుగా వెల్లడించారు. సీనియర్ సీఈసీలో ఆర్.జ్ఞాన శ్రయ 943 మార్కులు, ఎంఈసీలో ఆర్.వెంకట ఆదినారాయణ 940 మార్కులు సాధించినట్లు చెప్పారు. జూనియర్ ఇంటర్మీడియట్‌లో ఎంపీసీలో ఎం.రామ్ తులసి 470 మార్కులకు గాను 458 మార్కులు, బైపీసీలో వి.దిలీప్ కుమార్ 405 మార్కులు, సీఈసీలో గాయత్రి నాగ జయ 472 మార్కులు సాధించినట్లుగా తెలిపారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ డి.శ్రీనివాస్, డైరెక్టర్ వీవీ శ్రీకాంత్ అభినందించారు.

ఇంటర్ ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో వివేకా కీర్తి ప్రతిష్టలు

విశాలాంధ్ర-తెనాలి : ఇంటర్ మొదటి సంవత్సరం మరియు రెండవ సంవత్సరం పరీక్షా ఫలితాల్లో వివేక విద్యాసంస్థల విద్యార్థులు విజయదుందుభి మ్రోగించారు. సీనియర్ ఇంటర్‌లో కె.శ్రీహాసిని 990/1000 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో వివేకా కీర్తి ప్రతిష్టలను ఇనుమడింపజేసింది. 15 మంది విద్యార్థులు 987 మార్కులకు పైగా సాధించారు. జూనియర్ ఇంటర్‌లో కూడా ఇద్దరు విద్యార్థులు దుర్గాప్రసాద్ మరియు కబీర్‌ఖాన్‌లు 464/470 మార్కులు సాధించారని, ఆర్ట్స్ గ్రూపులో గురు లావణ్య 490/500 మార్కులు సాధించగా, 45 మంది విద్యార్థులు సీనియర్ ఇంటర్‌లో 95% మార్కులకు పైగా, 135 మంది విద్యార్థులు 90% మార్కులు సాధించి రికార్డు నెలకొల్పారని వివేక విద్యా సంస్థల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు డా.రామరాజు, జి.వెంకటరత్నం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్తమ మార్కులు సాధించిన 15 మంది సీనియర్ విద్యార్థులను, మరో 15 మంది జూనియర్ ఇంటర్ విద్యార్థులను వారి తల్లిదండ్రులను ఘనంగా సత్కరించారు.

ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించండి

విశాలాంధ్ర-తాడేపల్లి : ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్య కోరారు. శుక్రవారం సాయంత్రం సీతానగరంలో సీపీఐ నాయకులు శీలం శ్యామ్ అధ్యక్షతన సీపీఐ సీతా నగరం జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కాశయ్య మాట్లా డుతూ ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలన్నారు. గుంటూరు పార్లమెంట్‌కు ఇండియా కూటమి బలపరిచిన సీపీఐ అభ్యర్థి జంగాల అజయ్ కుమార్‌ని కంకి కొడవలి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని, మంగళగిరి నియోజకవర్గంలో ఇండియా కూటమి బలపరిచిన సీపీఎం అభ్యర్థి జొన్న శివశంకర్‌ను సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. తక్షణమే తాడేపల్లి ప్రాంతంలోని సీతానగరం తదితర ప్రాంతాలలో ప్రజలకు సక్రమంగా త్రాగునీరు అందించాలని కోరారు. ప్రజల సమస్యలు పరిష్కార కావాలంటే ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ తాడేపల్లి పట్టణ సహాయ కార్యదర్శి తుడిమెల్ల వెంకటయ్య, సీనియర్ నాయకులు మానికొండ డాంగే, మాణిక్యాలరావు, అనిల్, శ్రీను, నరసింహారావు, ప్రేమ్‌కుమార్, ప్రశాంత్ రాజ్, ప్రసన్న కుమార్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

వీజే విద్యార్థుల విజయ ప్రభంజనం

విశాలాంధ్ర-మంగళగిరి : ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలను ప్రభుత్వం శుక్రవారం విడుదల చేసింది. విడుదల చేసిన ఫలితాలలో మంగళగిరి వీజే కళాశాల విద్యార్థులు అద్భుతమైన విజయాలు సాధించారని కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ ప్రెగడ రాజశేఖర్ తెలిపారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో జి.మోహన్ సాయి బాలాజీ 985/1000 మార్కులతో ప్రథమ స్థానాన్ని, జి.గౌమిక 982/1000 మార్కులతో ద్వితీయ స్థానాన్ని, బైపీసీ విభా గంలో షేక్ ఉస్మా హమీద 971 మార్కులతో ప్రథమ స్థానాన్ని, వి.సుదర్శన్ 924 ద్వితీయ స్థానాన్ని, ఎంఈసీ విభాగంలో ఎ.జశ్విత 978/1000 మార్కులతో ప్రథమ స్థానాన్ని, సిహెచ్ మీనాక్షి 690/1000 మార్కులతో ద్వితీయ స్థానాన్ని, సీఈసీ విభాగంలో పి.నేహశ్రీ 902/1000 మార్కులతో ప్రథమ స్థానాన్ని, ఎం.శివ చైతన్య 872/1000 మార్కులతో ద్వితీయ స్థానాన్ని, జూనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో హెచ్.శ్రీలక్ష్మి పార్థసారథి 457/470 మార్కులతో ప్రథమ స్థానాన్ని, జె.నాగ వెంకట అమృత 456/470 మార్కులతో ద్వితీయ స్థానాన్ని, పి. తులసి సాయి గోపిక 456/470 మార్కులతో ద్వితీయ స్థానాన్ని, హెచ్‌ఈసీ విభాగంలో జి.రమ్య 477/500 మార్కులతో ప్రథమ స్థానాన్ని పొందారని రాజశేఖర్ తెలియజేశారు. ఈ ఘన విజయాలు సాధించిన విద్యార్థులకు, సహకరించిన అధ్యాపక సిబ్బందికి, తల్లిదండ్రులకు కళాశాల ప్రిన్సిపల్ అవ్వారి సత్యనారాయణ, వైస్ ప్రిన్సిపల్ జి.లక్ష్మి అభినందనలు తెలియజేశారు.

ఇంటర్ ఫలితాల్లో శ్రీ చైతన్య ప్రభంజనం



విశాలాంధ్ర-గుంటూరు : ఇంటర్ ఫలితాలలో ఉమ్మడి గుంటూరు జిల్లాలో శ్రీ చైతన్య తన సత్తా చాటిందని ఎగ్జిక్యూటివ్ ఏజీఎం దుర్గాప్రసాద్ తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సర ఫలితాల్లో ఎంపీసీ విభాగంలో ఎం.ఉమా మహేశ్వరి (466), ఎ.నాగ ప్రణదీఫ్(466), జి.వైష్ణవి(466) మార్కులతో ముగ్గురు రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచారన్నారు. బైపీసీ విభాగంలో సీహెచ్ శ్రీవెంకట అఖిల(434), పి.కారుణ్య ప్రియ దర్శి(434), జె.శ్రీ కీర్తన(434), బి.లేఖ్య(434), ఎస్‌కే నిహాల్ పర్వేజ్(434), ఎ.లోహిత(434) మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో తృతీయ స్థానంలో నిలిచారు. వీటితో పాటు ఎంపీసీ విభాగంలో 465 మార్కులకు పైగా 12 మంది, 464 మార్కులకు పైగా 33 మంది, 460 మార్కులకు పైగా 538 మంది, 450 మార్కులకు పైగా 1558 మంది, 400 మార్కులకు పైగా 4362 మంది సాధించారన్నారు. అదేవిధంగా 980 మార్కులకు పైగా 285 మంది, 970 మార్కులకు పైగా 588 మంది, 950 మార్కులకు పైగా 1573 మంది, 900 మార్కులకు పైగా 3852 మంది సాధించారు. విద్యార్థులకు డీన్స్ కిషోర్ కుమార్, చంద్రశేఖర్, కృష్ణ, అసోసియేట్ డీన్ హరిబాబు, ప్రిన్సిపాల్స్ శాంతకుమారి, భారతీదేవి, సంజయ్, సీతంరాజు, నాగుల్‌మీర, గోపికృష్ణ, బాలసుబ్రమణ్యం, కనగాల శ్రీనివాసరావు అభినందనలు తెలియజేశారు.

విశాలాంధ్ర గుంటూరు జిల్లా

ఇంటర్ ఫలితాల్లో 'విజ్ఞాన్' విజయభేరి

విశాలాంధ్ర-గుంటూరు : ఇంటర్ ఫలితాల్లో తమ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని విజ్ఞాన్ విద్యాసంస్థల సమన్వయకర్త గుదిమెళ్ల శ్రీకూర్మనాథ్ తెలిపారు. విజ్ఞాన్ జూనియర్ కళాశాలలో శుక్రవారం సాయంత్రం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపల్స్ జె.మోహనరావు, వై.వెంకటేశ్వర రావులు మాట్లాడుతూ ఏపీ ప్రభుత్వ విద్యా శాఖ విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో తమ కళాశాలకు చెందిన రెండో సంవత్సరం విద్యార్థులు కె.లీలావతి(989), జి.వైశాలి (988), ఎం.స్నేహ (987), ఎస్‌కే మీరావలి(987), కె.వంశీ క్రిష్ణ(987), టి.సంజయ్ తేజ (986), సీహెచ్ మనస్వి (986), టి.సంజయ్ తేజ(986), చైతన్య చంద్రశేఖర్(985), జి.శశిధర్ (985), జి.హారిక(985), వీవీ మేఘన(985), టి.చైతన్య చంద్రశేఖర్(985), జి.శశిధర్(985), ఆర్.రాఘ మానస(984), ఎస్.సౌమ్యశ్రీ(984), ఆర్.శివప్రియ(983), కె.భార్గవి(460), యూ.శ్రీజ (460), పి.లక్ష్మి అఖిల్(460), ఎస్‌కే రిజ్వానా(460), ఎస్‌వీఎస్ భ్రమరి (460), టి.చైతన్య సాయి, వి.విద్యాకళ(460), ఎంజీ అశ్వితారెడ్డి(460) మార్కులు సాధించారు. మొదటి సంవత్సరం విద్యార్థుల్లో 460కు పైగా మార్కులు 65 మంది సాధించారని, రెండో సంవత్సరం విద్యార్థుల్లో 980కి పైగా మార్కులు 42 మంది సాధించారని తెలియజేశారు.

ప్రభుత్వానికి రూ.259.78 కోట్ల ఆదాయం గుంటూరు ఆర్టీఏ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు ఆర్టిఏ ద్వారా 2023-24 ఆర్థిక సంవత్సరానికి 259.78 కోట్ల ఆదాయం ప్రభుత్వానికి సమకూర్చినట్లు గుంటూరు ఉప రవాణా కమిషనర్ షేక్ కరీం శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన లక్ష్యం రూ.403.59 కోట్లు కాగా రూ.259.78(64.37 శాతం)కోట్లు సాధించినట్లు తెలిపారు. గత ఆర్థిక సంవత్సరం 2023-24 ఆదాయం రూ.231.76 కోట్లతో పోలిస్తే రూ.12.38 కోట్ల వృద్ధిరేటు నమోదు చేసినట్లు తెలిపారు. త్రైమాసిక పన్నుల ద్వారా రూ.49.55 కోట్లు..జీవితకాలం పన్ను ద్వారా రూ.1.7.42 కోట్లు..ఫీజుల రూపంలో రూ.16.54 కోట్లు.. సర్వీస్ చార్జీల ద్వారా రూ.4.17 కోట్లు..వాహనాల తనిఖీల రూపంలో రూ.12.10 కోట్లు మొత్తంరూ.259.78 కోట్ల ఆదాయం ప్రభుత్వానికి గుంటూరు ఆర్టీఏ నుంచి సమకూర్చినట్లు షేక్ కరీం వెల్లడించారు.

ఈవీఎంల స్ట్రాంగ్ రూమ్స్ ఏర్పాట్లను పరిశీలన : కమిషనర్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా తూర్పు నియోజకవర్గ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ఏసి కాలేజిలో ఈవిఎంల స్ట్రాంగ్ రూమ్‌లను ఎన్నికల సంఘం నిర్దేశిత మార్గదర్శకాలకు అనుగుణంగా సిద్ధం చేయాలని నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి (ఆర్‌ఓ) కీర్తి చేకూరి ఇంజినీరింగ్, పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. శుక్రవారం గుంటూరు తూర్పు నియోజకవర్గ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ అయిన ఏసి కాలేజిలో స్ట్రాంగ్ రూమ్స్ ఏర్పాట్లను పరిశీలించి, తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు.

ఎన్నికల విధులపై అదనపు కమిషనర్ సమీక్ష : బీఎవ్వోలు శనివారం సాయంత్రానికి తమ వద్ద ఉన్న క్లెయిమ్ లను ఎలక్షన్ సెల్‌ల్లో అందించాలని నగర పాలక సంస్థ అదనపు కమిషనర్, ఆర్‌ఓ కె.రాజ్యలక్ష్మి తెలిపారు. శుక్రవారం స్థానిక లాడ్జ్ సెంటర్ లోని ఏ.యల్ బి.ఈ.డి కళాశాలలో బిఎల్‌ఓలు, సూపర్వైజర్లు, ఎన్నికల విధులపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

జగన్‌కు బుద్ధి చెప్పాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమ యంలో ఏఈఎల్‌సి ఆస్తులు కాపాడాలని అనేకమార్లు కలిసి విన్నవించినా పట్టించుకున్న పాపానపోలేదని ఏఈఎల్‌సి ఆస్తుల పరిరక్షణ కమిటీ సభ్యులు నల్లపు నీలాంబరం విమర్శించారు. నాడు ప్రతిపక్ష హోదాలో ఉన్న వైఎస్ జగన్‌ను కలిసి ఏఈఎల్‌సి ఆస్తులు అన్యాక్రాంతం పై వివరించి కాపాడాలని కోరినట్లు తెలిపారు. దీంతో వైఎస్ జగన్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే న్యాయం చేస్తానని చెప్పి ఐదు సంవత్సరాలు పూర్తయినప్పటికీ ఆ దిశగా న్యాయం చేయలేదని దుయ్యబట్టారు. అనంతరం కమిటీ సభ్యులు నల్లపు నీలాంబరం మాట్లాడుతూ ఏఈఎల్‌సి ఆస్తులే కాకుండా సీఎస్ఐ, బాప్టిస్ట్, ఆర్‌సిఎం తదితర అనేకమైన చర్చీల ఆస్తులు అన్యాక్రాంతం అవుతున్నట్లు ఆరోపించారు. విషయంలో 2019 ఎన్నికల ప్రచారంలో మాట ఇచ్చి దాటవేసిన వైఎస్ జగన్ ఎన్నికల వేళ మరోసారి మోసం చేసేందుకు వస్తున్న వైఎస్ జగన్‌ను క్రైస్తవులు బుద్ధి చెప్పాలన్నారు.

దాతృత్వం చాటుకున్న పారేపల్లి మహేష్



విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి నియోజకవర్గం దుగ్గిరాల మండలం రేవేంద్రపాడు గ్రామంలోని వైఎస్సార్ కాలనీలో నివాసం ఉంటున్న సమాన్ మారెమ్మ కుటుంబంలోని ఇద్దరు దివ్యాంగ ఆడపిల్లలకు ఇల్లు కట్టిస్తానని పారేపల్లి మహేష్ హామీ ఇచ్చిన నేపథ్యంలో పక్కా గృహమును కట్టించి శుక్రవారం గృహప్రవేశం చేసి నిత్యవసర సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పారేపల్లి రామకృష్ణ దంపతులు, కుటుంబ సభ్యులు పారేపల్లి మహేష్ మిత్ర బృందం తదితరులు పాల్గొన్నారు. పారేపల్లి మహేష్ చేసే మంచి కార్యక్రమాలకు మరింత చేయూతనిచ్చే విధంగా పారేపల్లి ఫౌండేషన్‌ను ప్రారంభించామని దీనికి దాతృత్వం కల అందరూ తమకు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వూట్లపాల శ్రీనివాస్, ఇసునూరి అనిల్ చక్రవర్తి, గాజుల శ్రీనివాస్‌రావు, తిరువీధుల కిరణ్ పాల్గొన్నారు.

నజీర్‌ను అత్యధిక మెజారిటీ గెలిపిస్తాం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఎన్డీఏ ఉమ్మడి తూర్పు అభ్యర్థి అయిన మహమ్మద్ నజీర్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తామని తూర్పు అసెంబ్లీ కన్వీనర్, డాక్టర్ ఉమా శంకర్ శనక్కాయల పేర్కొన్నారు. ఈ మేరకు శుక్ర వారం ఆటోనగర్‌లో ఉన్న డాక్టర్ ఉమా శంకర్ పార్టీ కార్యాలయం నందు బీజేపీ, టీడీపీ, జనసేన పార్టీ నాయకుల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ ఉమా శంకర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కారు స్థాపనకు బీజేపీ-తెలుగుదేశం-జనాసేన పార్టీ కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గుంటూరు తూర్పు అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి మహమ్మద్ నజీర్, గుంటూరు జిల్లా బీజేపీ అధ్యక్షులు వనమా నరేంద్ర, మాజీ మంత్రి శనక్కాయల అరుణ, పాటిబండ్ల రామకృష్ణ, డాక్టర్ శనక్కాయల రాజకుమారి, కో-కన్వీనర్ రఫీ, తూర్పు నియోజకవర్గంలోని బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL
D.No.31-31-21, SRI SAI BABA STREET, DABAGARDENS, VISAKHAPATNAM.

O.A. No. 879 / 2021

Between:
UNION BANK OF INDIA, (e-Andhra Bank),Hindu College Campus Branch,Market Center, Guntur Dist.,Rep. by its Chief Manager. ...Applicant
AND
M/s. Shaila Plastics, Rep. by its Proprietor-Shaik Rasheed,S/o.Rahaman.(Borrower)&Others. ...Dependents

To,
D-1:M/s. Shaila Plastics, Rep. by its Proprietor-Shaik Rasheed,S/o. Rahaman. (Borrower).
D-2:Shaik Rasheed, S/o. Rahaman. (Proprietor).
D-3:Shaik Rahaman, S/o. Rasheed (Co-Obligant).
D-4:Shaik Mahabunnisa, D/o.Mastan(Guarantor), All are R/o.New Dr.No.54-8-1961,Old Dr.No.15-14-29, 4th Line, RTC Colony, Guntur-522001.

SUMMONS BY WAY OF PAPER PUBLICATION
WHEREAS the applicant has instituted an application U/S 19 of the Recovery of Debts due to Banks and Financial Institutions Act. 1993 against you for the recovery of some mentioned therein together with current and future interest and other reliefs. You are here by summoned to appear and file return statement before this tribunal at 10.30am or at such time immediately thereafter according to the convenience of Tribunal on 22-04-2024 to answer the claim. If you intend to file any documents, you may file the same with a list along with the written statement. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader/Advocate duly instructed. Take notice that, in default of, your appearance on the day mentioned herein before, the proceeding will be heard and determined in your absence.
REGISTRAR, DEBTS RECOVERY TRIBUNAL, VISAKHAPATNAM

BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL
D.No.31-31-21, SRI SAI BABA STREET, DABAGARDENS, VISAKHAPATNAM.

O.A. No. 11 / 2024

Between:
INDIAN BANK, Main Branch, Naaz Center, Guntur, Rep. by its Chief Manager. ...Applicant
AND
M/s. Shaila Plastics, Rep. by its Proprietor-Shaik Rasheed,S/o.Rahaman.(Borrower)&Others. ...Dependents

To,
D-1:M/s.Mudra Cotton Traders, Rep. by its Proprietor-Thiyyagura Venkata Ratnam, W/o. Vemareddy.
D-2:Thiyyagura Venkata Ratnam, W/o. Vemareddy.
D-3:Thiyyagura Krishna Reddy, S/o. Vemareddy.
D-4:V.L. Narasimha Reddy, S/o. Vemareddy. All are R/o. Dr. No.52, Ankireddypalem, Guntur-522005.

SUMMONS BY WAY OF PAPER PUBLICATION
WHEREAS the applicant has instituted an application U/S 19 of the Recovery of Debts due to Banks and Financial Institutions Act. 1993 against you for the recovery of some mentioned therein together with current and future interest and other reliefs. You are here by summoned to appear and file return statement before this tribunal at 10.30am or at such time immediately thereafter according to the convenience of Tribunal on 01-05-2024 to answer the claim. If you intend to file any documents, you may file the same with a list along with the written statement. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader/Advocate duly instructed. Take notice that, in default of, your appearance on the day mentioned herein before, the proceeding will be heard and determined in your absence.
REGISTRAR, DEBTS RECOVERY TRIBUNAL, VISAKHAPATNAM

BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL
D.No.31-31-21, SRI SAI BABA STREET, DABAGARDENS, VISAKHAPATNAM.

O.A. No. 1141 / 2023

Between:
UCO BANK,Main Branch,9/1, Arundelpet, Guntur City,Guntur Dist, A.P.-522 002.Rep. by its Assistant General Manager. ...Applicant
AND
M/s. Shaila Plastics, Rep. by its Proprietor-Shaik Rasheed,S/o.Rahaman.(Borrower)&Others. ...Dependents

To,
D-1:Shaik Vali Basha,S/o.Shaik Abdul Mastan (Borrower and Mortgagor),R/o.Dr.No.9-8/3, Perecharla(Vill),Medikonduru(Md),Guntur-522005.
D-2:Shaik Khaja Pyari, W/o.Shaik Vali Basha (Guarantor),R/c.Dr. No.14-91/1, Nehru Nagar, Visakhapatnam-530040. Both are also R/o. Dr.No.4-49,Tadikonda, Guntur-522236, Andhra Pradesh, Contact No. 9849929646.

SUMMONS BY WAY OF PAPER PUBLICATION
WHEREAS the applicant has instituted an application U/S 19 of the Recovery of Debts due to Banks and Financial Institutions Act. 1993 against you for the recovery of some mentioned therein together with current and future interest and other reliefs. You are here by summoned to appear and file return statement before this tribunal at 10.30am or at such time immediately thereafter according to the convenience of Tribunal on 10-05-2024 to answer the claim. If you intend to file any documents, you may file the same with a list along with the written statement. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader/Advocate duly instructed. Take notice that, in default of, your appearance on the day mentioned herein before, the proceeding will be heard and determined in your absence.
REGISTRAR, DEBTS RECOVERY TRIBUNAL, VISAKHAPATNAM

తమిళ్‌నాడ్ మర్కంటైల్ బ్యాంక్ లిమిటెడ్ గుంటూరు శాఖ. డో.నెం.24-2-49, పట్నం బజార్, చాపరాలవారి వీధి, చందూరు మ్యాన్షన్, గుంటూరు, ఎ.పి-522003. ఫోన్ : 0863-2222964.

శీతల గిడ్డంగిలోని నిల్వల (ఎండుమిర్చి) అమ్మకపు వేలం ప్రకటన

తమిళనాడు మర్కెంటైల్ బ్యాంక్, గుంటూరు శాఖ యందు ఈ క్రింద పేర్కొనబడిన ఖాతాదారులు వారి యొక్క ఎండు మిర్చి శీతల గిడ్డంగిలో భద్రపరచిన రశీదులు కుదువపెట్టి ఋణము పొంది సకాలములో చెల్లించని కారణముగా బకాయిదారులకు వేలము నోటీసు జారీ చేయబడినది. ఈ క్రమములో నోటీసులో పేర్కొనబడిన వేలము తేది.16-04-2024న ఉ|| 11.00 గం||ల నుండి మా శాఖ ఆవరణము నందు జరుగునని యావన్మందికి తెలియచేయటమైనది.

రిజర్వు ధర: రూ.2,40,000/-

షరతులు : 1.పైన తెలిపిన మిర్చి బస్తాలను కొనుగోలు చేయదలిన వారు రూ.2,40,000 (అక్షరాల రెండు లక్షల నలభై వేల రూపాయలు మాత్రమే) 'తమిళనాడ్ మర్కెంటైల్ బ్యాంక్ లిమిటెడ్' పేరుతో డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా జమచేయవలెను. విజయవంతమైన పాటదారుడు మొత్తం సొమ్మును వేలం తేది.16-04-2024 సాయంత్రం గం|| 3.30 ని||లలోపు చెల్లించవలెను.
2.మిర్చి బస్తాలను గిడ్డంగి నుండి వారి ప్రాంతమునకు తరలించుటకు అయ్యే ఖర్చులను విజయవంతమైన పాటదారుడే భరించవలెను.
3.ఋణగ్రహీత ఈ పత్రికా ప్రకటనను నోటీసుగా భావించవలెను.
4.పైన తెలిపిన మిర్చి బస్తాలు రిజర్వు ధర కంటే తక్కువ ధరకు అమ్మబడవు.
5. వేలం నందు పాల్గొనదలచిన పాటదారులు వారి యొక్క ధృవీకరణ పత్రాలు అనగా పాస్‌పోర్టు, డ్రైవింగ్ లైసెన్స్, ఆధార్ కార్డు, ఓటర్ ఐడి కార్డు మరియు పాన్ కార్డు వంటివి ఎదైనా సమర్పించవలెను.
6. ఎట్టి కారణము చూపకనే వేలం తిరస్కరించుటగాని వేలము ఆపివేయుటగాని లేదా వాయిదా వేయుటకు గాని బ్యాంక్ అధీకృత అధికారికి పూర్తి అధికారము కలదు.
వివరముల కొరకు బ్రాంచి మేనేజర్, ఫోన్ : 9866536667 / 9150038358/ 9150039682 సంప్రదించగలరు.

ఖాతా నెంబరు	ఖాతాదారుని పేరు, చిరునామా	మంజూరు తేది	కోల్డ్‌స్టోరేజ్	సరుకు	గోదాంలోని నిల్వలు (బస్తాల సంఖ్య)
074700220102647	శ్రీ కొర్రపాటి రామారావు, తండ్రి: వెంకట సుబ్బయ్య, 1-110, పల్లపాడు, గుంటూరు-522017	19/04/2023	శ్రీ ప్రణతి కోల్డ్‌స్టోరేజ్ ప్రై.లిమిటెడ్, బైపాస్ రోడ్, లాల్‌పురం, గుంటూరు.	ఎండుమిర్చి	52

తేది : 12-04-2024, ప్రదేశం : గుంటూరు
సం/- బ్రాంచి మేనేజర్, తమిళనాడు మర్కెంటైల్ బ్యాంక్ లిమిటెడ్, గుంటూరు బ్రాంచి, గుంటూరు.

SBI స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా
తెనాలి బ్రాంచ్, కొత్తపేట, తెనాలి-522201,
ఫోన్ : 9849643700, మెయిల్ ఐడి : sbi.00927@sbi.co.in

సంక్షిప్త డిమాండ్ నోటీసు
(సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2)కు లోబడి జారీచేయబడిన నోటీసు)
ఈ దిగువ తెలిపిన చట్టబద్ధమైన వారసులకు ఈ నోటీసు జారీచేయబడినది. శ్రీ పూలమాల [illegible]

నోటీసు తేది: 04-03-2024 | NPA తేది: 06-05-2022

[illegible]

తేది : 12-04-2024

విశాలాంధ్ర
పల్నాడు జిల్లా

ఇంటర్ ఫలితాలలో కృష్ణవేణి విద్యార్థుల ప్రభంజనం

విశాలాంధ్ర-వినుకొండ : శుక్రవారం విడుదలైన ఇంటర్ ఫలితాలలో కృష్ణవేణి విద్యార్థులు రాష్ట్ర ర్యాంకులు సాధించారు. సీనియర్ ఇంటర్ ఫలితాలలో ఎంపీసీ విభాగంలో రాష్ట్ర స్థాయిలో 3వ ర్యాంకు ఎస్.కె జహీన 1000 మార్కులకు గాను 989 మార్కులు, రాష్ట్ర స్థాయిలో 4వ ర్యాంకు జె.కావ్య 1000 మార్కులకు గాను 988 మార్కులు, బైపీసీ విభాగంలో ఆర్. నవీన బ్లెస్సి 972, పి శ్రీవతి 971, సీఇసీ విభాగంలో టౌన్‌ఫస్ట్ ఎం తిరుపతిరావు 953 మార్కులు సాధించారు. జూనియర్ ఇంటర్ ఫలితాలలో రాష్ట్రస్థాయిలో 4వ ర్యాంక్ జి. నరేంద్ర 470 మార్కులకు గాను 463 మార్కులు, రాష్ట్రస్థాయిలో 5వ ర్యాంకు ఏ.ఎన్ వి ప్రజ్ఞ 470 మార్కులకు గాను 462 మార్కులు, బైపీసీ విభాగంలో టౌన్ ఫస్ట్ ర్యాంక్ బి. నాగ తేజశ్రీ 440 మార్కులకు గాను 429 మార్కులు, టౌన్ సెకండ్ ఎస్.కె ఎం.కరిష్మా 419 మార్కులు సీఈసీ విభా గంలో టౌన్ ఫస్ట్ ర్యాంక్ ఎస్ శ్రీలక్ష్మి 500 మార్కులకు గాను 475, కె.హారిక 500 మార్కులకు గాను 473 మార్కులు సాధించారు. విద్యార్థిని, విద్యార్థులను కళాశాల డైరెక్టర్లు బి.లింగారావు, ప్రిన్సిపల్ ఎం.వి. ఆంజనేయులు అభినందించారు.

బొల్లాను గెలిపించండి
6వ వార్డు ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే కుటుంబం





విశాలాంధ్ర-వినుకొండ : వినుకొండ నియోజకవర్గాన్ని అభివృద్ధిబాట పట్టించి, నిత్యం ప్రజల కోసం పనిచేసే నాయకుడు ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడుని, మరోమారు ఎమ్మెల్యేగా గెలిపించుకొని అభివృద్ధికి ఓటు వేయాలని వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మ నాయుడు సతీమణి మాజీ సర్పంచ్, బొల్లా ఆదిలక్ష్మి, వారి కుమార్తె మణి కుమారి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం వైసీపీ అభ్యర్థిగా ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మ నాయుడుకి మద్దతుగా ఆయన సతీమణి ఆదిలక్ష్మి, కుమార్తె మణి కుమారి పట్టణంలో 6వ వార్డులో ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని ఎన్ఎస్పీ కెనాల్ రోడ్డు నిర్మాణం, స్టేడియం నిర్మాణం, కొండపై ఘాట్‌రోడ్డు, సింగర చెరువు అభివృద్ధి, తాగునీటి పైప్ లైన్ ఏర్పాటు, నూతన పాఠశాల భవన నిర్మాణాలు వంటివి చేపట్టి వినుకొండను మరింతగా అభివృద్ధి చేసుకోవాలంటే మరోమారు అవకాశం కల్పించాలన్నారు. బడుగు బలహీనవర్గాలకు చెందిన ఎంపీ అభ్యర్థి పి.అనిల్ కుమార్ యాదవ్‌కి ఓటు వేసి ఎంపీగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళలు, వార్డులోని పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాలలో ప్రభుత్వ కళాశాలల హవా

విశాలాంధ్ర-కారంపూడి: మండలంలోని ఏపీ మోడల్ కళాశాల, ఏపీఎస్‌డబ్ల్యూఆర్‌జేసీ కళాశాల విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. శుక్రవారం ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్మీడియెట్ ఫలితాలలో ఏపీ మోడల్ కళాశాలకు చెందిన ఈ కుసుమకుమారి ఎంపీసీ గ్రూపు నందు 946 మార్కులతో మండలంలో ప్రథమ ర్యాంకు సాధించగా, బైపీసీ గ్రూపులో ఏపీ సాంఘికగురుకుల జూనియర్ కళాశాలకు చెందిన ఎం.ధనేష్ 965 మార్కులతో మండలంలో ప్రథమ ర్యాంకు సాధించారు. ఏపీ సాంఘికగురుకుల జూనియర్‌కళాశాలకు చెందిన ఆర్ హనుమంతునాయక్, భిషప్‌భాగ్యయ్య, క్రిస్టినా జూనియర్ కళాశాలకు చెందిన మల్లవరపు దేవహర్షిణి ఎంపీసీ గ్రూపులో 932 మార్కులతో మండలంలో ద్వితీయర్యాంకు సాధించారు. ఏపీ మోడల్ కళాశాలకు చెందిన ఆర్ శ్రీలక్ష్మి బైపీసీ గ్రూపు నందు 821 మార్కులతో ద్వితీయ ర్యాంకు సాధించింది.

జేబు దొంగల చేతివాటం
- మొన్న సిద్ధం బస్సు యాత్రలో, : నిన్న భువనేశ్వరి పరామర్శలో

విశాలాంధ్ర-శావల్యాపురం : ఎన్నికల సందర్భంగా నాయకులు చేస్తున్న ప్రచార కార్యక్రమాల్లో జేబు దొంగల చేతివాటం ఎక్కువైపోతుంది. తమ నాయకున్ని చూద్దామని కార్యకర్తలు ఉత్సాహంతో వెళ్తుంటే దొంగలు మాత్రం వారికి నిరాశను కల్పిస్తున్నారు. మొన్న సీఎం జగన్‌మోహన్ రెడ్డి చేపట్టిన సిద్ధం బస్సు యాత్రలో, నిన్న నారా భువనేశ్వరి నిజం గెలవాలి పరామర్శ కార్యక్రమాల్లో దొంగలు మాత్రం తమ చేతివాటాన్ని ప్రదర్శించారు. బస్సు యాత్రకు పల్నాడు, ప్రకాశం జిల్లాల నుంచి ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు. అదేవిధంగా నిజం గెలవాలి పరామర్శ యాత్రకు ప్రజలు వేలాదిగా పాల్గొన్నారు. సందట్లో సడెమియా అన్నట్లుగా జేబు దొంగలు తమ చేతి వాటన్ని ప్రదర్శించారు. జనాల జేబుల్లో పర్సులు, నగదుతో పాటు కొంత మంది సెల్‌ఫోన్లు కూడా చోరీకి గురైనట్లు తెలిపారు. కార్యకర్తలు, అక్క చెల్లెమ్మలు తమ నాయకుల కోసం సభలు, ర్యాలీలకు వెళ్లే ముందు తమ ఆభరణాలను, డబ్బులను కొంచెం భద్రం చేసుకుని వెళ్లాలని పోలీసులు సూచిస్తున్నారు.

సూపర్ సిక్స్ పథకాలపై ప్రచారం

విశాలాంధ్ర-దుర్గి : టీడీపీ, జనసేన, బీజేపీ మాచర్ల నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి ఆదేశాలు మేరకు ఉమ్మడి పార్టీల నాయకులు దుర్గిలో పర్యటించారు. ఈ సందర్భంగా నాయకులు యాదవుల వీధుల్లో ఇంటింటికి వెళ్లి ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడిన తరువాత అమలయ్యే సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను అందించి వివరించారు. ఉమ్మడి ప్రభుత్వం రాగానే సూపర్ సిక్స్ పథకాలకు మొదటి ప్రాధాన్యత కల్పిస్తారని చెప్పారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా జూలకంటి బ్రహ్మారెడ్డిని, ఎంపీగా లావు శ్రీకృష్ణదేవరాయలకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను నాయకులు కోరారు. రాష్ట్ర ప్రజలందరూ మార్పు కోరుకుంటున్నారన్నారు. అభివృద్ధి, సంక్షేమం ఉమ్మడి ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో సింగు నాగేశ్వరరావు, డి.జానికీ రామయ్య, మేకల రామయ్య, యాగంటి వెంకటేశ్వర్లు, బి.శాంతి తదితరులు పాల్గొన్నారు.

సిద్ధం సభకు తరలివెళ్ళిన విద్యార్థులు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు దశదిశలూ మార్మోగేలా చేస్తున్న సిద్ధం..సిద్ధం..అనే నినాదాలు, యుద్ధం.. యుద్ధం.. అని వినిపిస్తూ ప్రత్యర్థుల గుండెల్లో గుబులు పుట్టిస్తున్నాయని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య అన్నారు. ఈ నేపథ్యంలో కూటమి ఓటమికి ఇంక కూతవేటు దూరం మాత్రమే మిగిలి ఉన్నట్లు ఆయన తెలిపారు. పానుగంటి చైతన్య ఆధ్వర్యంలో బృందావన్ గార్డెన్స్ లోని ప్రభుత్వ విప్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి క్యాంపు కార్యాలయం నుంచి విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీకి విద్యార్థి విభాగం రీజనల్ కోఆర్డినేటర్ విఠల్, జిల్లా అధ్యక్షుడు వినోద్, జిల్లా నాయకులు గంటి, రవి, బాజి, జగదీష్, అజయ్, మస్తాన్, రాజేష్, కరీమ్, కిరణ్, సాదిక్, సన్ని, కెనడి పాల్గొన్నారు.

ముస్లింల ఇంటింటా ప్రచారం

విశాలాంధ్ర-తాడికొండ : తెలుగుదేశం పార్టీ గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి పి.చంద్రశేఖర్, అలాగే తాడికొండ నియోజకవర్గ అభ్యర్థి తెనాలి శ్రావణ్ కుమార్‌ను గెలిపించాలని కోరుతూ నియోజకవర్గ కేంద్రమైన తాడికొండలో ముస్లింలు శుక్రవారం ఇంటింట ప్రచారం నిర్వహించారు. చంద్రబాబు మ్యానిఫెస్టో సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. కరపత్రాలు పంపిణీ చేశారు. వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ముస్లింలపై దాడులు పెరిగాయని ధ్వజమెత్తారు. మైనార్టీల రక్షణ తెలుగుదేశం పార్టీతో సాధ్యమన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు షేక్ అబ్దుల్ గని, షేక్ రిజ్వాన జిలాని, షేక్ లాల్ వజీర్, పర్వేజ్, అధిక సంఖ్యలో ముస్లింలు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రతిభా పల్నాడు కళాశాలల విద్యార్థులు

విశాలాంధ్ర-మాచర్ల: ఇంటర్మీడియట్ ఫలితాలలో పలనాడు, ప్రతిభా జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించినట్లు కళాశాలల సెక్రెటరీ కరెస్పాండెంట్ పఠాన్ నాగుర్ వలి తెలిపారు. శుక్రవారం నాగుర్‌వలి విలేకరులతో మాట్లా డుతూ తమ కళాశాల విద్యార్థులు ఎప్పటిలాగే ఈ ఏడాది కూడా ఉత్తమ ఫలితాలు సాధించడం సంతోషకరమ న్నారు. పల్నాడు జూనియర్ కాలేజ్ విద్యార్థిని భానుమతి 463, మార్కులతో పట్టణంలోని మొదటి స్థానంలో నిలిచిందన్నారు. అదేవిధంగా ఆర్.స్వాతి 458, షేక్ రేష్మ 453, సంజీవ్ నాయక్ 450, మాచర్ల సురేష్ 450 మార్కులు సాధించారన్నారు. అదేవిధంగా ప్రతిభా కళాశాలకు సంబంధించిన మొదటి సంవత్సరం ఎంపీసీ గ్రూప్ విద్యార్థిని సయ్యద్ నాజియా పర్వీన్ 452 మార్కులు సాధించగా, అనూష 440 మార్కులు సాధించడం జరిగిందన్నారు. జూనియర్ బైపీసీ గ్రూపు నందు పి.మోషే మరియు జి.హారిక 396 మార్కులు, షేక్ వహీదా 385, సీఈసీలో సంధ్యారాణి 419, షేక్.బషీర్ 403 మార్కులు సాధించగా, ద్వితీయ ఇంటర్ ఎంపీసీ గ్రూప్ ఫలితాలలో షేక్ అర్షియా సుల్తానా, ఎం.రామ్ చరణ్ తేజ్, కొత్త వెంకటేష్ 980 మార్కులు సాధించినట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఘనంగా అభినందించారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ మారేపల్లి లక్ష్మీనారాయణ, డైరెక్టర్లు షేక్ మస్తాన్ వలి, ఆంజనేయ శాస్త్రి, తదితర అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలు రేపటితరం కోసం ఆలోచించాలి : నారా భువనేశ్వరి

విశాలాంధ్ర-బొల్లాపల్లి : రాష్ట్ర ప్రజలంతా రేపు వారి కుటుంబాలు, తర్వాతి తరం ఎలా బతుకు తాయని ఆలోచించి జాగ్రత్తగా ఓటే యాలని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్ర బాబు సతీమణి నారా భువనేశ్వరి పిలుపు నిచ్చారు. చంద్రబాబు ముఖ్య మంత్రిగా ఉన్న అయిదేళ్లలో ఏం చేశారు? జగన్ ఏం చేయలేదో ఆలోచించుకుని రానున్న ఎన్నికల్లో ఓటు వేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. శుక్రవారం పల్నాడు జిల్లా వినుకొండ నియోజకవర్గంలో నారా భువనేశ్వరి నిజం గెలవాలి యాత్ర రెండోరోజు కొనసాగింది. బొల్లాపల్లి మండలం రేమిడిచర్లలో భువనే శ్వరి పర్యటించారు. చంద్రబాబు అరెస్టు సమయంలో మనస్తాపానికి గురై చని పోయిన కార్యకర్త కుటుంబాన్ని భువనే శ్వరి పరామర్శించి ఓదార్చారు. షేక్ హుస్సేన్ సాహెబ్ కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేశారు. రాష్ట్రంలో మే 13న జరగబోయే కురుక్షేత్ర యుద్ధంలో ప్రజలందరూ ఓటు అనే ఆయుధాన్ని వివేకంతో సంధించాలన్నారు. మరీ ముఖ్యంగా మహిళలు ఈ యుద్ధాన్ని ముందుండి నడింపిం చాలని కోరారు. భువనేశ్వరి వెంట పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు, మాజీఎమ్మెల్యే మక్కెనమల్లికార్జునరావు, జీవీ తనయుడు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో కృష్ణవేణి కళాశాల ప్రభంజనం

విశాలాంధ్ర-మాచర్ల: ఇంటర్మీడియట్ ఫలితాల్లో పట్టణానికి చెందిన కృష్ణవేణి కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ వై వెంకట్రామయ్య తెలిపారు. వెంకటరామయ్య మాట్లాడుతూ శుక్రవారం ప్రకటించిన ఫలితాల్లో తమ కళాశాల విద్యార్థులు పట్టణంలోని అన్ని గ్రూపులలో టౌన్ ఫస్ట్ గా ప్రభంజనం సృష్టించిందన్నారు. అలాగే ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో మాచర్ల పట్టణ నియోజకవర్గ చరిత్రలో రెండు దశాబ్దాలకు పైగా మునుపెన్నడూ లేని విధంగా 986 మార్కులతో స్టేట్ ర్యాంకుతో డి వైష్ణవి నూతన చరిత్ర లిఖించిందన్నారు. అలాగే బైపీసీలో బృంగా సంతోష్వర్మ 955 మార్కులు, సీఈసీలో ఎస్కె సమీర్బాషా 904 మార్కులతో పట్టణలో టౌన్ ఫస్ట్ గానిలిచారు. ఎంపీసీలో షేక్ షాహీనా 460 మార్కులతో, షేక్ సమీర్ 459 మార్కులు సాధించగా బైపీసీలో యజ్జల సౌమ్య 417 మార్కులతో, సీఈసీలో షేక్ నాగుల్మీరా 451, షేక్ మెహతాజ్ 450 మార్కులతో టౌన్ ఫస్ట్‌గా నిలిచారు. క్వాలిఫైడ్ అధ్యాపకులచే ఉత్తమ బోధనను అందించడమే తన కళాశాల లక్ష్యమన్నారు. అనంతరం ఫలితాలలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు, అధ్యాపకులు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

చెరువులు నూరు శాతం నింపుకునేలా పర్యవేక్షించాలి : కలెక్టర్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: జిల్లాలోని తాగునీటి చెరువులను నాగర్జున సాగర్ కుడి కాలువ, కృష్ణ వెస్టన్ డెల్టా కాలువకు విడుదల చేసిన నీటి ద్వారా నూరు శాతం నింపుకునేలా ఇరిగేషన్, ఆర్‌డబ్లుఎస్, పంచాయితీ రాజ్, రెవెన్యూ, మున్సిపల్ శాఖల అధికారులు సమన్వయంతో నిరంతర పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ వేణు గోపాల్ రెడ్డి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ వీసీ సమావేశ మందిరం నుంచి కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, ఆర్‌డబ్లుఎస్ ఎస్‌ఈ సురేష్‌తో కలసి నాగర్జున సాగర్ కుడి కాలువ, కృష్ణ వెస్టన్ డెల్టా కాలువకు విడుదల చేసిన నీటి ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని తాగునీటి చెరువులు నింపటంపై ఇరిగేషన్, ఆర్‌డబ్లుఎస్, మున్సిపల్ ఇంజనీర్లు, తహశీల్దార్లు, ఎంపీడీవోలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ నాగర్జున సాగర్ కుడి కాలువ, కృష్ణ వెస్టన్ డెల్టా కాలువకు తాగునీటి అవసరాల కోసం ఏప్రిల్ 17వ తేది వరకు మాత్రమే నీటిని విడుదల చేయటం జరుగుతుందని, ఇరిగేషన్, ఆర్‌డబ్లుఎస్ శాఖలు రూపొందించి షెడ్యూల్ ప్రకారం ఖచ్చితంగా తాగు నీటి చెరువులు నూరు శాతం నింపుకునేలా మండల, గ్రామస్థాయిలోని అధికారులు పర్యవేక్షించాలన్నారు.

పెనుమాకలో శ్రీ వైకుంఠ కోదండ రామాలయం పునఃనిర్మాణ శంకుస్థాపన

విశాలాంధ్ర-తాడేపల్లి : మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని పెనుమాకలో శుక్రవారం 126 ఏళ్ల చరిత్ర కలిగిన శ్రీ వైకుంఠ కోదండ రామాలయం పునఃనిర్మాణ ఆలయ శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. ఈ శంకుస్థాపన కార్యక్రమాన్ని కమిటీ అధ్యక్షులు చేజర్ల లక్ష్మీనారాయణ, దుర్గా భవాని దంపతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ పెనుమాకలో శ్రీ వైకుంఠ కోదండ రామాలయనికి 126 సంవత్సరాల చరిత్ర ఉందని అన్నారు. సంవత్సరం లోపు ఆలయ నిర్మాణం చేసుకొని ప్రారంభోత్సవ చేసుకోవడానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రామాలయం కమిటీ ఉపాధ్యక్షులు అన్నం నాగబాబు, కృష్ణ బలిజ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోలా అశోక్ కుమార్, కృష్ణ బలిజి రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ కోలా భవాని మణికంఠ, కృష్ణ బలిజ సంఘం పెద్దలు కోలా వీరాంజనీయులు, విస్సా నాగేశ్వరరావు, గద్దం వెంకటేశ్వరరావు, ఎర్రఫిరు, బొక్క నాని, కొల్లి శేషు, కావూరు సదాశివరావు, విసం సాంబశివరావు, విసం కోటేశ్వరరావు, చేజర్ల వెంకట్రావు, చేజర్ల జనర్దన్‌రావు, విసం జవర్ లాల్, విసం వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాలలో సత్తా చాటిన భాష్యం విద్యార్థులు

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ఇంటర్ పరీక్షా ఫలితాలలో భాష్యం విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలను సాధించారని భాష్యం విద్యాసంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ తెలిపారు. శుక్రవారం విడుదలైన ఇంటర్ ఫలితాలలో జూనియర్ ఎంపీసీ విభాగంలో భాష్యం ఐఐటి జేఈఈ అకాడమీ విద్యార్థులు ఎం.హేమప్రియహాసిని, జి.సాయి మనోజ్ఞలు 470 మార్కులకుగానూ 466 మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచారన్నారు. జూనియర్ ఎంపీసీ విభాగంలో మొత్తం 230 మంది విద్యార్థులు 460కి పైగా మార్కులు సాధించారన్నారు. సీనియర్ ఎంపీసీ విభాగంలో జి.చంద్ర లేఖ్య 1000 మార్కులకుగానూ 990 మార్కులు, బి. అభిజ్ఞ, ఎం.లహరి, పి.సాయి మనోజ్ఞ, కె.వినోదినిలు 988 మార్కులు సాధించారన్నారు. సీనియర్ విభాగంలో మొత్తం 97 మంది విద్యార్థులు 980కి పైగా మార్కులు సాధించారని రామకృష్ణ తెలిపారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను చైర్మన్ రామకృష్ణ, విద్యాసంస్థల డైరెక్టర్ అభినందించారు.

జనసేన కార్యకర్తల బాధ్యత మాది

విశాలాంధ్ర-గుంటూరు : కూటమి లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి. రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా ఏర్పడిన ఈ కూటమికి అందరూ సహకరించాలి. కష్టపడి పనిచేసిన జనసైనికుల బాధ్యత నాది అని గుంటూరు పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. గుంటూరులోని టీడీపీ పార్లమెంటరీ కార్యాలయంలో తూర్పు నియోజకవర్గ జనసేన డివిజన్ ప్రెసిడెంట్‌ల సమావేశం శుక్రవారం మధ్యాహ్నం జరిగింది. ఈ కార్యక్రమంలో పెమ్మసాని మాట్లాడుతూ కార్యకర్తల్లో కష్టపడి పనిచేసిన వారెవరు? చేయని వారు ఎవరో తెలుసుకోవడం కష్టమేమీ కాదని, విజయానికి అనుకూలంగా పనిచేసిన వారి బాధ్యత తాను చూసుకుంటానని ఆయన చెప్పారు. ఉమ్మడి కార్యాలయం ఏర్పాటు చేస్తామని, ఎవరెవరు ఏయే బాధ్యతలను నిర్వహించాలన్న విషయంపై సమన్వయం చేసుకుందామని తెలి పారు. ఓటింగ్ ప్రక్రియపై ఓటర్లకు అవగాహన కల్పిస్తూ, ప్రతి బూత్ నుంచి కనీసం ఐదు ఓట్లు ఎన్‌రోల్ చేయాలని చెప్పారు. గుంటూరు తూర్పు జనసేన పార్టీ సమన్వయకర్త నేరెళ్ల సురేష్ కుమార్, తదితర డివిజన్ ప్రెసిడెంట్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమం కావాలంటే ఫ్యాన్‌కు ఓటు వేయండి

విశాలాంధ్ర-రెంటచింతల : అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా రాష్ట్రంలో జనరంజక పాలన సాగించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వానికి మరోసారి పట్టం కట్టాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని వైసీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి కోరారు. మండలంలోని జెట్టిపాలెం గ్రామంలో గురువారం రాత్రి నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయనకు గ్రామ ప్రజలు ఘనస్వాగతం పలికారు. 2014 ఎన్నికల్లో అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు వాటిని విస్మరించి అమలు చేయలేదన్నారు. రుణమాఫీ అని చెప్పి రకరకాల కారణాలతో రైతులను, పొదుపు సంఘాలను మోసం చేశాడన్నారు. ముఖ్యమంత్రి జగన్ ఐదేళ్లలో దాదాపుగా ప్రతి హామీని నెరవేర్చారన్న సంగతి ప్రజలు గుర్తించాలన్నారు. నిన్న మొన్నటి వరకు వలంటీర్లను తిట్టిపోసిన చంద్ర బాబు ఇప్పుడు నాలుక మడతేసి తాను అధికారంలోకి రూ.10 వేల జీతం ఇస్తామనడం విడ్డూరంగా ఉందన్నారు. అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే వైసీపీని ఆదరించాలన్నారు. ప్రతి ఇంటికి సంక్షేమాన్ని అందించిన వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి ప్రజలంతా అండగా నిలవాలన్నారు. అంతకుముందు ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డికి స్థానిక నేతలు అంజయ్య, మండల వైసీపీ అధ్యక్షుడు గొట్టం బ్రహ్మారెడ్డి, ఎంపీపీ సంపూర్ణమ్మ, జిల్లా మహిళా అధ్యక్షురాలు దాసరి చౌడేశ్వరి తదితరులు స్వాగతం పలికారు.

14న ముస్లిం మైనారిటీ ఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర-సత్తెనపల్లి : ఈ నెల 14వ తేదిన జరగబోయే ముస్లిం మైనారిటీ నాయకుల ఆత్మీయ సమావేశం విజయవంతం చేయాలని మాజీ మంత్రి ఉమ్మడి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ కోరారు. గురువారం పార్టీ కార్యాలయంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఈ నెల 14వ తేదిన జరగబోయే ముస్లిం మైనారిటీ నాయకుల నియోజకవర్గ స్థాయి ఆత్మీయ సమావేశం విజయ వంతం చేయాలని, ప్రస్తుత ప్రభుత్వం చేస్తున్న దుష్ప్రచాలపై ముస్లిం మైనారిటీ నాయకులపై జరుగుతున్న దాడులు దౌర్జన్యాలపై దీటుగా సమాధానం ఇవ్వాలని కన్నా లక్ష్మీనారాయణ మైనారిటీ నాయకులను కోరారు. మైనారిటీలను జగన్ మాయలో పడటానికి సిద్ధంగా లేరన్నారు. మోసపూరిత ప్రకటనలు పట్ల అప్రమత్తంగా ఉండాలని ముస్లిం వర్గాలకు తెలియచేయవలసిన బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్తపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ మండల పట్టణ మైనార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీ హయాంలోనే బీసీల అభివృద్ధి : లావు శ్రీకృష్ణ దేవరాయలు

విశాలాంధ్ర-వినుకొండ: బీసీలు అంటే తెలుగుదేశం తెలుగుదేశం అంటేనే బీసీలని నరసరావుపేట టీడీపీ పార్లమెంటు అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. శుక్రవారం సాయంత్రం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదురు. ఎన్డీఏ కూటమి జనసేన బీజేపీ బలపరిచిన ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవ రాయలను వినుకొండ అసెంబ్లీ అభ్యర్థి జీవి ఆంజనేయులు విజయాన్ని కాంక్షిస్తూ జయహో బీసీ సభ నిర్వహించారు. నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున అన్ని కులాల చెందిన బీసీలు హాజర య్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు న్యాయవాది సైదారావు అధ్యక్షత వహించారు. ఎంపీ అభ్యర్థి శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ. నాడు ఎన్టీఆర్ హయాంలో బీసీలకు పెద్దపీట వేశారని. ఎర్రం నాయుడు. అయ్యన్నపాత్రుడు. నేడు అచ్చ నాయుడు రాష్ట్ర అధ్యక్షులుగా గుర్తు చేశారు. చంద్రబాబు హయాంలో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ కల్పిస్తే నేడు జగన్ ప్రభుత్వం 24 శాతానికి కుదించిందన్నారు. జగన్ రెడ్డికి బీసీలపై ఎటువంటి ప్రేమ లేదన్నారు. మంత్రులు ఇచ్చినప్పటికీ వారిని డమ్మీలుగా చేశారని. టీడీపీ ప్రభుత్వం రాగానే 50 ఏళ్లకే బీసీలకు పెన్షన్ సదుపాయం కలుగజేయడం జరుగుతుందని. గతంలో మాదిరిగానే బీసీ కార్పొరేషన్. బీసీలకు రుణాలు ఇవ్వటం జరుగుతుందన్నారు. జగన్ రెడ్డి హయాంలో బీసీ సప్లై లేకుండా చేశారన్నారు. టీడీపీ ప్రభుత్వం రాగానే. ఎస్సీ ఎస్టీలకు రక్షణ చట్టం ఉన్న మాదిరిగా. బీసీలకు కూడా రక్షణ చట్టం కల్పించడం జరుగుతుందన్నారు. తన ఎంపీ కాలంలో వరికపూడిసెల అన్ని అనుమతులు తెచ్చానని. అలాగే శ్రీశైలం నుండి తెలంగా ణకు. నీరు మళ్లించే క్రమంలో తాను పల్నాడు ప్రాంతానికి కూడా మీరు మళ్ళించాలని కోరానని అది అమలు చేయని కారణంగా పల్నాడు ప్రాంతంలో 9 లక్షల ఎకరాలకు నీరు లేకుండా పోయి రైతాంగ నష్టపోయారన్నారు. టీడీపీ ప్రభుత్వం రాగానే గోదావరి నీరు సాగర ద్వారా కుడికాలకు నీరు మళ్లించి చివరి భూముల వరకు నీరు అందించడం జరుగుతుందన్నారు. తన హయాములో జల మిషన్‌కు 500 కోట్లు నిధులు తీసుకు వచ్చానని అయితే రాష్ట్ర ప్రభుత్వం పనులు చేయకుండా నిర్లక్ష్యం చేసిందన్నారు. ఒక వినుకొండ ప్రాంతానికి 60 కోట్లు నిధులు తేవడం జరిగిందన్నారు. ఇటీవల టీడీపీలో చేరిన. ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ బీసీలకు అండ టీడీపీ అని, వైసీపీలో అవమానాలు భరించలేకనే టిడిపిలోకి తరలివస్తున్నారన్నారు. పదవుల కోసం తాను ఎప్పుడు ప్రాకులాడలేదని అన్నారు. రాష్ట్ర, జిల్లా బీసీ నేతలు కనకాచారి. పలువురు ఎమ్మెల్సీలు బిజెపి నేతలు మేడం రమేష్, యార్లగడ్డ లోని కుమార్, జనసేన నేతలు శ్రీనివాసరావు, తదితరు బీసీ నేతలు పాల్గొన్నారు.

తస్లీమాను పరామర్శించిన మహిళా సమాఖ్య బృందం



విశాలాంధ్ర-పెదకాకాని : మండల పరిధిలోని వెంగళరావు నగర్‌కు చెందిన తస్లీమాను ఆమె భర్త అతికిరాతకంగా బ్లేడుతో గొంతు కోయటంతో ఆమె గుంటూరు జీజీహెచ్‌లో చికిత్స పొందుతుంది. విషయం తెలుసుకున్న గుంటూరు జిల్లా మహిళా సమైక్య బృందం ఆమెను శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి రెంటాల కుమారి మాట్లాడుతూ తస్లీమాకు అతి చిన్న వయ సులోనే మాయమాటలు చెప్పి ప్రేమిస్తున్నానని నమ్మించి ఇరువైపులా పెద్దలను అంగీకరింపచేసి పెళ్లి చేసుకోవడం జరిగిందన్నారు. పెళ్లయిన తరువాత వరకట్నం వేధింపులు మొదలుపెట్టి పుట్టింటి నుంచి రూ.5 లక్షలు తేవాలని గృహహింసకు గురి చేస్తుంటే ఆమె పోలీసులను ఆశ్రయించడం జరిగిందని, దీంతో తప్పనిసరి పరిస్థితులలో నమ్మకంగా కాపురం చేస్తూ కొన్నాళ్ళు గడిచిన తరువాత తనపై పెట్టిన కేసు కేసు ఉపసంహరించుకోమనని ఆమెపై ఒత్తిడి చేయడంతో తాను కేసు ఉపసంహరించుకోనని కరా కండిగా చెప్పటంతో ఆమె గొంతును బలవంతంగా బ్లేడుతో కోసి పారిపోయాడని తస్లీమా చెప్పిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జి.లక్ష్మి, గంగాదేవి పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాలలో పొన్నూరు వివేక ప్రభంజనం

విశాలాంధ్ర-పొన్నూరు : ఏపీ జూనియర్, సీనియర్ ఇంటర్ ఫలితాలలో పొన్నూరు-వివేక జూనియర్ కాలేజి తన ప్రత్యేకతను చాటుకుంటూ రాష్ట్ర స్థాయిలోనే అత్యుత్తమ ఫలితాలను సాధించింది. 990 మార్కులతో కొప్పాక శ్రీహాసిని-రాష్ట్ర స్థాయిలోనే అత్యుత్తమ ర్యాంకు సాధించి, పొన్నూరు ప్రతిభను రాష్ట్ర స్థాయిలో ద్విగుణీకృతం చేసింది. సీనియర్ ఇంటర్‌లో మొత్తం 213 మంది హాజరవగా, 54 మంది విద్యార్థులు 900 మార్కులకు పైగా మార్కులు సాధించటం విశేషం. ఇందులో 980 పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 8 మంది. కొల్లిపర శ్రీవైష్ణవి 988 మార్కులు సాధించింది. విజయాలు సాధించిన విద్యార్థులను కళాశాల డైరెక్టర్ యు.సుకుమార్ బాబు, ప్రిన్సిపాల్ భవానీప్రసాద్, డీన్ బోసు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

ఇంటర్ ఫలితాలలో అభ్యుదయ విద్యార్థినుల ప్రతిభ



విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఇంటర్మీడియట్ బోర్డు విడుదల చేసిన సీనియర్, జూనియర్ ఇంటర్ ఫలితాలలో జూనియర్ ఇంటర్ ఎంపీసీ, బైపీసీలో 98శాతం ఉత్తీర్ణత, ఎంఈసీ, సీఈసీ నందు 96శాతం ఉత్తీర్ణత సాధించినట్లు అభ్యు దయ కళాశాల ప్రిన్సిపల్, డైరెక్టర్ బి.రోహిణిదేవి, తెలిపారు. సీనియర్ ఇంటర్ నందు ఎంపీసీ, బైపీసీ 99శాతం, ఎంఈసీ, సీఈసీ నందు 95శాతం ఉత్తీర్ణత సాధించినట్లు చెప్పారు. సీని యర్ ఇంటర్ నందు అత్యధిక మార్కులు సాధించిన ఎస్.సారిక (977 మార్కులు), జూని యర్ ఇంటర్ అత్యధిక మార్కులు సాధించిన బి.లూథియా (447 మార్కులు) సాధించినట్లు పేర్కొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-శావల్యాపురం : స్థానిక జడ్పీ పాఠశాలలో ఈ ఏడాది నూతనంగా ప్రారంభించిన మహిళా జూనియర్ కళాశాల్లోని విద్యార్థినులు ఇంటర్ మీడియట్ ప్రథమ సంవత్సర పరీక్షా ఫలితాల్లో అత్యున్నతమైన ప్రతిభ కనబరచి 76 శాతం ఉత్తీర్ణతను సాధించినట్లు హెచ్ఎం బొడ్డపాటి విజయలక్ష్మి శుక్రవారం తెలిపారు. హెచ్ఎం మాట్లాడుతూ మొత్తం 33 మంది విద్యార్థినులు ఇంటర్ పరీక్షలు రాయగా 25 మంది ఉత్తీర్ణులయ్యారని, ఎంపీసీలో 20 మందికి గాను 15 మంది, బైపీసీలో 13 మందికి గాను 10 మంది ఉత్తీర్ణులైనట్లు తెలిపారు. మహిళా జూనియర్ కళాశాల ప్రారంభించిన తొలి ఏడాదిలోనే విద్యార్థినులు మంచి ఫలితాలు సాధించడం శుభపరిణామమన్నారు. ప్రతిభ చూపి ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థినులను గ్రామస్తులు, హెచ్ఎం, ఉపాధ్యాయులు కె.శ్రీనివాసరాజు, ఉన్నం శ్రీనివాసరావు అభినందించారు.

ఆశ్రమ ఆస్తులను పరిరక్షించాలని సీఎంకు విన్నపం

విశాలాంధ్ర-సత్తెనపల్లి : శ్రీ సనారీ వీర బ్రహ్మేంద్ర ఆశ్రమం ఆస్తులను పరిరక్షించాలని ముఖ్య మంత్రి జగన్‌మోహన్ రెడ్డికి ఆశ్రమ బాధ్యులు వినతిపత్రం అందించారు. బస్ యాత్రలో భాగంగా బస్సు వద్ద ఆశ్రమ బాధ్యులు వినతిపత్రం స్వామి వారి ఫోటో, స్వామి వారి శేషవస్త్రం అందించారు. తన సిబ్బంది ద్వారా ఆశ్రమ బాధ్యులు ఇచ్చిన పత్రాన్ని తీసుకొన్నారు. దీనిపై స్థానిక మంత్రి అంబటి రాంబాబు జోక్యం చేసుకొని అన్యాక్రాంతం కాకుండా ఆపారని, తప్పుడు రిజిస్ట్రేషన్‌లను వెంటనే రద్దు చేయించి ఆశ్రమం ఆస్తులను కాపాడాలని సీఎంకుఅందించిన విజ్ఞాపన పత్రంలో కోరారు.

సుభానికి నివాళులర్పించిన భాష్యం ప్రవీణ్

విశాలాంధ్ర-అమరావతి : మండలంలోని నెమలికల్లు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త షేక్ జానీ భాష తండ్రి షేక్‌సుభాని బ్రెయిన్ స్ట్రోక్ తో శుక్రవారం మరణించారు. టీడీపీ పార్టీ అభ్యర్థి భాష్యం ప్రవీణ్ వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, భౌతికాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసీపీ వీడి టీడీపీలో చేరిన 20 కుటుంబాలు

విశాలాంధ్ర-విజయపురిసౌత్ : మాచర్ల మండలంలోని చింతల తండాకు చెందిన 20 వైసీపీ కుటుంబాలు మాచర్ల నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి సమక్షంలో శుక్రవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. వారందరికీ జూలకంటి బ్రహ్మారెడ్డి టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని చెప్పారు. పార్టీలో చేరిన వారిలో బాణావత్ మంగతానాయక్, రాము నాయక్, బిచ్చా తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో చింతల తండా టీడీపీ ప్రెసిడెంట్ స్వామి నాయక్, రమావత్ రాజ్ కుమార్ నాయక్ పాల్గొన్నారు.

22న కన్నా నామినేషన్

విశాలాంధ్ర-సత్తెనపల్లి : సత్తెనపల్లి నియోజకవర్గ జనసేన, బీజేపీ బలపరిచిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థి, మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ ఈ నెల 22న నామినేషన్ వేయనున్నట్లు పార్టీ వర్గాలు గురువారం తెలిపాయి. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సత్తెనపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఓటర్లకు తెలుగుదేశం పార్టీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి అయిన కన్నా లక్ష్మీనారాయణ 22న ఉదయం 10 గంటలకు నామినేషన్ దాఖలు చేయుచున్నారు. నామినేషన్ రోజు ఉదయం ఎనిమిది గంటలకు టీడీపీ అభ్యర్థి కన్నా క్యాంప్ కార్యాలయం నుంచి ర్యాలీగా బయలుదేరి స్థానిక తహశీల్థార్ కార్యాలయానికి వెళ్లి నామినేషన్ దాఖలు చేయుచున్నారు. ఈ కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, జనసేన, బీజేపీ కార్యకర్తలు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు.

కారు ఢీకొని కూలీ మృతి

విశాలాంధ్ర-శావల్యాపురం: కారు ఢీకొట్టడంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన గుంటూరు కర్నూలు జాతీయ రహదారిపై మండలంలోని గంటవారి పాలెం వద్ద శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు గంటవారిపాలెంలోని పాముల కాలనీకి చెందిన కట్టా కామేశ్వరరావు (53) ప్రతి రోజూ ఉదయాన్నే వినుకొండకు వెళ్ళి రోజూవారీ కూలి పనులు చేసుకొంటూ జీవనం సాగిస్తున్నాడు. అదే క్రమంలో వేల్పూరుకు వెళ్ళే కొత్తరోడ్డు వద్ద బస్సు ఎక్కేందుకు శుక్రవారం రోడ్డు దాటుతుండగా వినుకొండ నుండి గుంటూరు వెళుతున్న కారు వేగంగా ఢీకొట్టింది. స్థానికులు వెంటనే శావల్యాపురం పీహెచ్సీకి తీసుకు రాగా డాక్టర్లు చనిపోయినట్లు నిర్ధారించారు. మృతునికి ఇద్దరు బార్యలు, నలుగురు కుమార్తెలు, ఒక కుమా రుడు ఉన్నారు. కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చల్లా సురేష్ తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

విశాలాంధ్ర-రొంపిచర్ల : మండలంలోని అన్ని గ్రామాలలో శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు మండల విద్యుత్‌శాఖ ఏఈ కె.రాంబాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పిడుగు రాళ్ళలో గల 220/132/33 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్‌లో అత్యవసర మరమ్మ త్తుల నిమిత్తం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నామన్నారు. మండలం లోని రొంపిచర్ల, మర్రిచెట్టు పాలెం, బుచ్చి పాపన్నపాలెం, సుబ్బయ్య పాలెం విద్యుత్ సబ్ స్టేషన్ల పరిధిలో గల గ్రామాలలో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందన్నారు. 3 ఫేస్ విద్యుత్ శనివారం తెల్లవారు జామున 12 గంటల నుంచి ఉదయం 9 గంటల వరకు ఇవ్వబడుతుందన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించిన శ్రీ కాకతీయ జూనియర్ కాలేజ్

విశాలాంధ్ర-పెదకూరపాడు : ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాలలో శ్రీ కాకతీయ జూనియర్ కాలేజీ విద్యార్థిని విద్యార్థులు ప్రథమ ఫలితాలు సాధించారు. ద్వితీయ సంవత్సర ఫలితాలలో రాజవరపు లక్ష్మీప్రసన్న 1000కి 974 మార్కులు ఎంపీసీ విభాగంలో సాధించాలని కరస్పాండెంట్ శ్రీదేవి లలిత బాబు తెలిపారు. అడుసు మల్లీ సుప్రియ 952 మార్కులు, డిడ్ల హెప్సీ 951 మార్కులు, కుక్కమల్ల పవిత్ర 938 మార్కులు, బైపీసీ విభాగంలో ముప్పా శిరీష 910 మార్కులు సాధించారని తెలిపారు. బైపీసీ విభాగంలో బెల్లంకొండ నవ్య 423 మార్కులు 440కు గాను సీఈసీ విభాగంలో దొడ్డి విజయ కీర్తి 452 మార్కులు సాధించినట్లు చెప్పారు. విద్యార్థులను కరస్పాండెంట్ దీవి లలిత బాబు, ప్రిన్సిపల్ అశోక్ అభినందించారు.

ఇంటర్‌లో కస్తూర్బా ప్రథమ స్థానం

విశాలాంధ్ర-రెంటచింతల : ఇంటర్ ఫలితాల్లో మండలంలో కస్తూర్బా విద్యార్థినులు ప్రథమస్థానం సాధించినట్లు ప్రిన్సిపాల్ రాజకుమారి తెలిపారు. బాణావతు వైష్ణవి బైపీసీలో 926 మార్కులు సాధించినట్లు వెల్లడించారు. 21 మందికి గాను 15 మంది బాలికలు ఉత్తీర్ణులైనారు. ప్రథమ సంవత్సరంలో 23 మందికి గాను 18 మంది ఉత్తీర్ణులయ్యారు. బైపీసీలో 393 మార్కులతో జె.శివకుమారి మొదటిస్థానం కైవసం చేసుకుంది. ఆదర్శ పాఠశాల రెండో సంవత్సరంలో వి.మణి కంఠ 670 మార్పులు సీఈసీ కోర్సులో సాధిం చాడు. ఇంటర్‌లో కె.స్వప్న సీఈసీలో 264 మార్కులు వచ్చాయి.

CHANGE OF NAME
I, **ADDANKI MUSTAFA GHOUSE (Old name) S/o.FAREED SAHEB,** Resident of D.No:16-53, Kotnalsa Bazar, Vinukonda-522647, Palnadu District, A.P., I have Changed my name as **ADDANKI MUSTHAFA GHOUSE (New Name), S/o. FAREED SAHEB,** Hereafter my name is known as **ADDANKI MUSTHAFA GHOUSE (New Name), S/o.FAREED SAHEB.**